

మధుసూదనుడు..

సొంత నిధులతో గంగనందించిన అపర భగీరథుడుఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అని రైతులు కొనియాడుతున్నారు. - 8లో



వైఎస్సార్‌సీపీలోకి వలసలు

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. పలువురు జగనన్నకు మద్దతుగా నిలుస్తున్నారు. - 8లో



ప్రాణం తీసిన ఈత సరదా

ఈత సరదా ఓ యువకుడి ప్రాణాలు తీసిన ఘటన నాయుడుపేట మండలంలో విషాదాన్ని నింపింది. - 8లో

న్యూస్‌రీల్

సీఎంపై దాడి హేయమైన చర్య



తిరుమల ఆలయం వెలుపల మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

తిరుమల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం హేయమైన చర్య అని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ఆయన సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. బస్సు యాత్ర కొనసాగకుండా భయపెట్టాలని.. హత్యాయత్నం చేయాలని ఒక రకమైన కుట్రతో దాడి చేశారన్నారు. సీఎంకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఈ దాడికి పాల్పడ్డారన్నారు. రాళ్లతో కొట్టమని ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా కూటమి ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఓడిపోతామన్న భయంతో సీఎం జగన్‌పై దాడిచేయించారని, ఈ దాడి వెనుక టీడీపీ కుట్ర ఉందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ పథకాలను కాపీ కొట్టి తాను ఇస్తానంటే ప్రజలు నమ్మరన్నారు. ఈ సారి 175 కు 175 వైఎస్సార్‌సీపీ గెలవడం ఖాయమన్నారు. పురందేశ్వరి, పవన్ కల్యాణ్, లోకేష్, సుజనాచౌదరి, సీఎం రమేష్ ఓడిపోవడం కూడా ఖాయమని జోస్యం చెప్పారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 4 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 77,511 మంది స్వామివారిని దర్శించుకోగా, 26,553 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.28 కోట్లు సమర్పించారు. టైమ్‌స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 10 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.


మద్యం రహిత ఎన్నికలే లక్ష్యం



మాట్లాడుతున్న మంగళగిరి సెబ్ జేసీ అరుణారావు

సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా నగదు డంపింగ్‌లు, మద్యం నిల్వలు ఉన్నాయని తెలిసిన వెంటనే సిబ్బంది దాడులు నిర్వహించాలని, అలాగే మద్యం రహిత ఎన్నికలు నిర్వహించాలన్న ఎన్నికల కమిషనర్ ఆదేశాలను అందరూ పాటించాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జేసీ హెడ్‌క్వార్టర్స్ మంగళగి బీ.అరుణారావు తెలిపారు. మంగళవారం ఆయన సూళ్లూరుపేటకు విచ్చేసి తడ ఇంటిగ్రేటెడ్ వద్ద, బూదనం టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో తనిఖీలు చేపట్టారు. అక్కడి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం సూళ్లూరుపేట సెబ్ కార్యాలయాన్ని పరిశీలించారు. తర్వాత ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో డీపీఎల్, ఎన్‌డీపీఎల్, ఐడీ, ఎండీపీఎస్‌కు సంబంధించి పక్కా సమాచారంతో డంపింగ్, అధిక మద్యం నిల్వలపై దాడులు నిర్వహించాలన్నారు. డీపీఎల్‌కి సంబంధించిన కేసుల్లో ముద్దాయిలను విచారించి సంబంధిత జీఆర్‌ఓ నుంచి అధికంగా మద్యం కొనుగోలు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ఏఈఎస్ జీ.నరసింహారావు, తిరుపతి అడిషినల్ ఎస్పీ ఏ.రాజేంద్ర, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

2014లోఎన్నికలకు ముందు. 'మేం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేస్తాం. ఏం అక్కచెల్లెమ్మలూ..! మీరెవ్వరూ బ్యాంక్‌ల్లో రుణాలు చెల్లించొద్దు. అంతేకాదు.. ఇంటికో ఉద్యోగం ఇస్తాం. ఉద్యోగాలు ఇవ్వని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తాం. ప్రతి మహిళనూ లక్షాధికారిని చేస్తాం. ప్రతి రైతునీ రారాజుని చేస్తాం' అంటూ ప్రగల్భాలు పలికిన చంద్రబాబు ప్రజలందర్నీ బురిడీ కొట్టించారు. 2014 నుంచి 2019 వరకు కుంభకర్ణుడిలా నిద్రపోయి ఎన్నికల ముందు మేల్కొన్నారు. మహిళల పవిత్రతకు ప్రతీకైన పసుపు-కుంకుమ పేరుతో ముష్టి విదిల్చినట్టు చిల్లర వేసి మహిళల ఓట్లు దండుకోవాలని చూసి బోల్తాపడ్డారు. ఇప్పుడు సూపర్ సిక్స్ పేరుతో మరో మారు మాయచేసేందుకు సన్నద్ధమయ్యారు. దీనిపై మహిళలు మండిపడుతున్నారు. మాయలోడి మాటలు నమ్మబోమని తేల్చిచెబుతున్నారు. ఇచ్చినమాటకు కట్టుబడిన జగనన్నకే మా మద్దతు అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



పసుపు దగా..!

ఎన్నికల ముందు చంద్రబాబు బూటకపు హామీలు

- 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణమాఫీ అంటూ మోసాలు
- 2019 ఎన్నికలకు ముందు పసుపు-కుంకుమ పేరుతో దొంగ నాటకాలు
- ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ సన్నాయి నొక్కులు
- ముక్కున వేలేసుకుంటున్న జనాలు
- మేం నమ్మం బాబోయ్ అంటున్న మహిళలు

బాబు నట్టేట ముంచాడు



శ్రీకనకదుర్గా మహిళా పొదుపు సంఘంలో నేను సభ్యురాలిని. మేము డ్వాక్రా సంఘం ద్వారా 2014లో రూ.3లక్షలు బ్యాంకు రుణం తీసుకుని 10 మంది సభ్యులు ఒక్కొక్కరికీ రూ.30వేలు చొప్పున పంచుకున్నాము. 2014 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రుణమాఫీ చేస్తానని మమ్మల్ని నమ్మించి ఓట్లేయించుని అధికారంలోకి వచ్చాడు. అధికారంలోకి వచ్చాక మమ్మల్ని నట్టేట ముంచేశాడు. ఆ తర్వాత 2019 ఎన్నికలకు ముందు పసుపు, కుంకుమ పేరుతో అక్క, చెల్లెమ్మలను మరోసారి మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూశాడు. పసుపు-కుంకుమ పేరుతో ఇచ్చిన ముష్టి రూ.3 వేలు కూడా కొందరికే ఇచ్చారు. 2019 ఎన్నికల్లో జగనన్న 'వైఎస్సార్ ఆసరా' పేరుతో డ్వాక్రా రుణమాఫీ అంశాన్ని నవరత్నాల్లో చేర్చి ఇప్పటికే నాలుగు విడతల్లో వడ్డీతో సహా మాఫీ చేశారు. లోను రీపేమెంట్ పూర్తి కావడంతో మళ్లీ మాకు బ్యాంకు ఒక్కొక్కరికీ రూ.2లక్షల చొప్పున మొత్తం మా ఒక్క గ్రూపునకే రూ.20లక్షలు రుణం ఇచ్చారు. ఆ రుణ సాయంతో నేను సొంతంగా ఇంటి దగ్గర చిన్నపాటి షాపు పెట్టుకున్నాను. షాపులో అన్ని ఖర్చులు పోను నెలకు రూ.10వేలు ఆదాయం వస్తోంది. జీవనం సాఫీగా సాగుతోంది. చంద్రబాబు అధికారం కోసం ఎంతటి వంచనకైనా దిగజారుతాడు. ఆయన ఎన్ని హామీలిచ్చినా మళ్లీ నమ్మి మోసపోయేందుకు మేము సిద్ధంగా లేము. ఈ సారి జగనన్నను గెలిపించుకుంటాం. – జ్యోతిరామేశ్వరి, పద్మనగర్, రేణిగుంట మండలం

హామీలే..అమలుండదు



ఎన్నికల్లో గెలిచేందుకు చంద్రబాబు ఎన్ని హామీలైన ఇస్తాడు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి నేను ఈ మంచి చేశానని చెప్పుకునే ధైర్యం చేయడం లేదు. అదిస్తా.. ఇదిస్తా.. అని ఇంకా హామీలు ఇస్తూనే ఉన్నాడు. గత ఎన్నికలప్పుడు రుణమాఫీ చేస్తానని నమ్మబలికాడు. తీరా ఎన్నకల్లో గెలిచాక మహిళల్ని మోసం చేశాడు. డ్వాక్రా రుణ అప్పు రూ.40 వేలు ఉండగా నాలుగేళ్లు వేధించి మా చేత కట్టించాడు. తీరా ఎన్నికల ముందు పసుపు, కుంకుమ పేరుతో రూ.10 వేలు ఇచ్చి మాయ చేయాలని చూశాడు. అందుకే ఆ ఎన్నికల్లో చంద్రబాబును మహిళలే దగ్గరుండి ఓడించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పాడు. నా బిడ్డకు ఉద్యోగం వస్తుందని ఐదేళ్లు ఎదురు చూశాను. చివరికి ఉద్యోగం లేకనే పెళ్లిచేసి పంపించేశాను. మా తమ్ముడు జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని పేదలకు అందించాడు. రాజకీయంగా, సామాజికంగా నాకు ఈ సమాజంలో ఎంతో గౌరవం లభించిందంటే అది జగన్‌తోనే. నాలుగుసార్లు రూ.18,000 చొప్పున వైఎస్సార్ చేయూత అందింది. రుణమాఫీ ద్వారా రూ.10 వేలు లబ్ధి చేకూరింది. పావలా వడ్డీ కింద రూ.3,750 నా అకౌంట్‌కి వేశారు. చంద్రబాబు అంటే మాయలోడు. మహిళా లోకానికి అంతా తెలుసు. జగన్ మాట ఇస్తే నెరవేరుస్తాడు. జీవితాంతం ఆయన్ను మరిచిపోము. – కవితమ్మ, జీవకోన, తిరుపతి

చావైనా బతుకైనా జగనన్నతోనే



చావైనా బతుకై నా మా అన్న జగనన్నతోనే నడవాలని నిశ్చయించుకున్నాం. చంద్రబాబును నమ్ముకొని గతంలో ప్రతి కుటుంబం మోసపోయింది. ఎన్నికలు వచ్చే సరికి మరోసారి మోసంగించేందుకు మాయమాటలు చెబుతున్నారు. ఇలాంటి మాయ మాటలను నమ్మే పరిస్థితి ఉండదు. ఎన్ని హామీలు ఇచ్చినా వాటి నమ్మం. నమ్మకం లేదు కాబట్టే చంద్రబాబు నోటికి వచ్చిన హామీలన్నీ ఇస్తున్నాడు. గతంలో మా నాన్న పింఛన్ కోసం జన్మభూమి కమిటీ వద్దకు అనేక సార్లు తిరిగినా... మా మొర ఆలకించలేదు. ఉద్యోగం ఇస్తానన్నాడు. ఇంటి స్థలం ఇస్తానని మోసం చేశాడు. జగనన్న నా కుటుంబానికి, మా పుట్టింటికి చేసిన మేలు మరువలేనిది. నాతో పాటు మా అత్త వాళ్లకి సొంత ఇంటి స్థలాలను అందించారు. ఒక్కో ఇంటి స్థలం విలువ రూ.4 లక్షల పైమాటే. మా నాన్నకి, మా మామయ్యకి పింఛన్లు వస్తున్నాయి. అమ్మ ఒడి కింద రూ.13 లబ్ధి పొందాను, సున్నా వడ్డీ కింద రూ.18,000, జగనన్న తోడు పథకం కింద రూ.10వేలు చొప్పున మూడు సార్లు రూ.30 వచ్చింది. మా అన్న జగనన్న దమ్మున్న నాయకుడు. జగనన్నకే మా మద్దతు. – పీ.దుర్గా, అంబేద్కర్ నగర్, తిరుపతి

మోసాల బాబు మాకొద్దు



హిందూ ధర్మంలో పసుపు, కుంకుమకు ఎంతో ప్రాధ్యానత ఉంది. 2019 ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని పసుపు, కుంకుమ పేరుతో అరకొరగా డబ్బులు ఇచ్చి మోసం చేశాడు. మహిళల గౌరవాన్ని అపహాస్యం చేసి అవమానించారు. అదే పసుపు, కుంకుమని ఆయనకే పూసి ఓడించి ఇంట్లో కూర్చోబెట్టాం. అలాగే 2014 నుంచి 2019దాకా అధికారంలో ఉన్న చంద్రబాబు పొదుపు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టాడు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారు. పొదుపు మహిళలకు రుణమాఫీ చేసి ఆదుకున్నారు. వైఎస్సార్ ఆసరా కింద నాకు సుమారు రూ.32 వేలు దాకా వచ్చింది. ఇచ్చిన మాటమీద నిలబడి ఏటా రుణమాణీ చేశారు. మోసం చేసే చంద్రబాబుకి, ఇచ్చిన మాటమీద నిలబడే జనన్నకు ఉన్న తేడా అదే. అందుకే జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మహిళలంతా సిద్ధంగా ఉన్నాం. – ఎస్‌డీ పర్వీన్, కోటపోలూరు గ్రామం, సూళ్లూరుపేట మండలం

ముష్టి వేసి ఓట్లు దండుకున్న బాబు



2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు రుణ మాఫీ పేరుతో బురిడీ కొట్టించారు. 2014 నుంచి 2019 ఎన్నికల వరకు పొదుపు మహిళల పైన చిన్నచూపు చుశారు. రుణ మాఫీ చేయకుండా వారిని దగా చేశారు. ఎన్నికలకు ముందు పసుపు, కుంకుమ పేరుతో ముష్టి వేసినట్టు చిల్లర వేసి ఓట్లు దండుకున్నారు. ఈ ఏడాది కూడా మరో సారి పొదుపు మహిళలను చంద్రబాబు మోసం చేసేలా భూటకపు మాటలతో ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. 2019 ఎన్నికల తరువాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఆయన ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాకు అండగా నిలిచారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేసి ఆదుకున్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికే మా మద్దుతు. – పసుమర్తి బాలపరమేశ్వరి, బంగారుపేట, వెంకటగిరి

నిన్ను నమ్మలేం బాబూ



గత ఎన్నికలకు నెల ముందు పసుపు, కుంకుమ అంటూ.. ఖాతాలలో 10 వేల నగదు వేసినట్టు నమ్మ బలికాడు. తీరా ఎన్నికలు అయినాక చూస్తే నా ఖాతాలో నగదు జమకాలేదు. ప్రస్తుత ఎన్నికల సమయంలో మళ్లీ ఆరు గ్యారెంటీలంటూ ప్రచారాలలో ఊదరగొట్టే మాటలు చెబుతున్నారు. గతంలో ఏ ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబు.. మళ్లీ ఆయన చెబుతున్న గ్యారెంటీలపై మాకు నమ్మకం లేదు. ప్రజలు ఎవ్వరూ ఆయన్ని నమ్మలేరు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నాడు. నాకు ఈ ప్రభుత్వంలో వైఎస్సార్ చేయూత ద్వారా రూ.18,750 నాలుగు విడతలు అందింది. అలాగే వితంతు పింఛన్ నెలకు రూ.3వేలు ఇస్తున్నారు. హామీలు నెరవేర్చిన ప్రభుత్వానికి మా మద్దతు తెలియజేస్తున్నాం. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటాం. – లక్ష్మమ్మ , చిన్నపాండూరు అరుంధతివాడ, వరదయ్యపాళ్యం మండలం

నమ్మించి.. వంచించిన బాబు



2014 ఎన్నికలకు ముందు మెనిఫెస్టోలో డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు అబద్ధాలు చెప్పి మహిళల చేత ఓట్లు వేయించుకున్నారు. బ్యాంకుల్లో ఎవ్వరూ అప్పు కట్టొద్దు.. నేనొస్తా.. తీర్చేస్తానని నమ్మబలికాడు. ఆ తర్వాత ఐదేళ్లు పట్టించుకోలేదు. నా అప్పు బ్యాంక్‌లో వడ్డీతో కలిపి రూ.2 లక్షలు పేరుకుపోయింది. ఆ తర్వాత 2019 ఎన్నికలకు ముందు పసుపు, కుంకుమ పేరుతో మహిళలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో పాదయాత్రగా వస్తున్న జగనన్నకు మా బాధలు చెప్పుకున్నాం. ఆ సందర్భంలో ఆయన డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మాటిచ్చారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాదీ రుణ మాఫీ చేయడంతో పాటు బ్యాంక్ ద్వారా కొత్త రుణాలను ఇచ్చారు. దీంతో నేను చిన్నపాటి టీ స్టాల్ పెట్టుకుని సంతోషంగా జీవిస్తున్నాను. జగనన్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మా కుటుంబానికి ఏడాదికి రూ.1.92 లక్షలు ఇచ్చి ఆదుకున్నారు. ఈ సారి నా ఓటు జగనన్నకే. – ఎంటేటి నాగభూషణమ్మ, నెల్లిపూడి

జగనన్న మాటంటే మాటే



గతంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబునాయుడు మోసం చేశాడు. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదు. ప్రశ్నించిన గొంతులు నొక్కాడు. మహిళలను అవమానించాడు. ఎన్నికల ముందు పసుపు- కుంకుమ పేరుతో మోసం చేయాలని చూశాడు. ప్రస్తుతం చంద్రబాబును ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరు. చంద్రబాబు నాయుడు ఇక ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా నమ్మము. ఆయన్ను నమ్మి మోసపోయింది చాలు. ప్రతీసారీ మోసపోవడానికి సిద్ధంగా లేము. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం జగనన్న రుణమాఫీ చేశాడు. వైఎస్సార్ ఆసరా పేరుతో నాలుగు విడతలుగా డ్వాక్రా రుణాలన్నీ మాఫీ చేశాడు. వచ్చే సార్వత్రి ఎన్నికల్లో కూడా జగనన్న వెంటే ఉంటాం. ఆయన గెలుపునకు కృషి చేస్తాం. తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తాం. – పీ.రోజారమణి, లక్ష్మీగణపతి డ్వాక్రా సంఘం, పాకాల మండలం

నామినేషన్లకు సర్వం సిద్ధం

- రేపు ఎన్నికల నోటిఫికేషన్
- ఆ రోజు నుంచే నామినేషన్ల ఘట్టం
- ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ



ప్రవీణ్‌కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టం గురువారం నుంచి ప్రారంభంకానుంది. ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో అదే రోజు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ను తూచాతప్పకుండా పాటించాల్సి ఉంటుంది. మార్చి 16వ తేదీన 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జూన్ 6వ తేదీ వరకు కోడ్ నిబంధనలు వర్తిస్తాయి.

రేపటి నుంచి నామినేషన్ల స్వీకరణ

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం నుంచి నామినేషన్లు స్వీకరించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అదే రోజు ఉదయం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 25 వరకు గడువు ఉందని చెప్పారు. 26న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు 29 వరకు గడువు ఉంటుందని వెల్లడించారు. మే 13న పోలింగ్ ఉంటుందని, జూన్ 4న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం–2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం–2బీ సమర్పించాలని, నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామని తెలిపారు. పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్లు స్వీకరించమని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చన్నారు. రెండు కంటే ఎక్కువ నియోజకవర్గాల నుంచి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచి చేస్తున్న ఖర్చులు అతని ఖాతాలో లెక్కిస్తామన్నారు.



కలెక్టరేట్ కార్యాలయం, పార్లమెంట్ నామినేషన్ల స్వీకరణ కేంద్రం

రిటర్నింగ్ ఆఫీసర్లు
తిరుపతి పార్లమెంట్‌కు
ప్రవీణ్‌కుమార్-కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి
వెంకటగిరి
హెచ్‌ఎం.ధ్యానచంద్ర-జాయింట్ కలెక్టర్
తిరుపతి
అదిత్ సింగ్-కార్పొరేషన్ కమిషనర్
చంద్రగిరి
ఏ.నిషాంత్‌రెడ్డి-తిరుపతి ఆర్డీఓ
గూడూరు
కిరణ్‌కుమార్-గూడూరు ఆర్డీఓ
సూళ్లూరుపేట
ఆర్.చంద్రముని, సూళ్లూరుపేట ఆర్డీఓ
శ్రీకాళహస్తి
ఎన్.రవిశంకర్‌రెడ్డి-శ్రీకాళహస్తి ఆర్డీఓ
సత్యవేడు
నరసింహులు-స్పెషల్ డెప్యూటీ కలెక్టర్, ఏపీఐఐసీ, సత్యవేడు

ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లే కీలకం



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి సిటీ: ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ పాత్ర కీలకమని, పోలింగ్ కేంద్రాలలో జరిగే విషయాలను ఎప్పటికప్పుడు సాధారణ ఎన్నికల పరిశీలకులకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా పోలింగ్ కేంద్రాలలో మైక్రోఅబ్జర్వర్లుగా విధులు కేటాయించిన 1,200 మంది ఉద్యోగులకు ఎన్నికల విధులపై ఇచ్చిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. భారత ఎన్నికల కమిషన్‌కు సూక్ష్మ పరిశీలకులు కళ్లు, చెవులు వంటివారన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి పోలింగ్ ముందురోజు చేరుకోవాలని, అక్కడి పరిస్థితులు, మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులకు రిపోర్ట్ ఇవ్వాలన్నారు. పోలింగ్ జరిగే రోజున ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాన్నారు. మే 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే సాధారణ పరిశీలకులకు, సెక్టోరియల్, రిటర్నింగ్ అధికారుల దృష్టికి చేరవేయాలన్నారు. మాక్ పోలింగ్ ఓటింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు ఏజెంట్ల సమక్షంలో జరగుతుందన్నారు. పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ఉంటుందని, ప్రిసైడింగ్ అధికారులు పక్కాగా క్లోజింగ్ ఆఫ్ ఈవీఎం ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. ఎన్నికల శిక్షకులు రామ్మోహన్, చెన్నయ్య, కేంద్ర ప్రభుత్వ, బ్యాంక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై తక్షణం స్పందించండి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: జిల్లాలో తాగునీటి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విజయవాడ ఏపీ సచివాలయం నుంచి సీఎస్ జవహర్‌రెడ్డి తాగునీటి సమస్యలతోపాటు, విద్యుత్ సమస్యలకు తావు లేకుండా చేపట్టాల్సిన అంశాలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. వేసవి నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

క్లుప్తంగా

అద్దెకు తీసుకున్న కార్లు కుదువబెట్టి పరార్

తడ: అద్దెకు తీసుకున్న కార్లు ఇతరులకు కుదువబెట్టి వచ్చిన సొమ్ముతో ఓ వ్యక్తి పలాయనం చిత్తగించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. ఎస్‌ఐ పీ.నరశింహారావు కథనం.. తడకు చెందిన గుణశేఖర్ వద్ద ఉన్న ఓ కారుని శ్రీసిటీ పరిధిలోని ఇరుగళం గ్రామానికి చెందిన బాబు నెలవారి అద్దెకు తీసుకున్నాడు. ఆ తర్వాత తడకే చెందిన మరో వ్యక్తి రాజశేఖర్‌కి చెందిన మరో కారును కూడా అద్దెకు తీసుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత బాబు ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. తమ కార్లను కుదువబెట్టి బాబు పారిపోయాడని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు



కాజ్‌వే పై నుంచి స్వర్ణముఖి నదిలో పడ్డ లారీ

నాయుడుపేట టౌన్: పట్టణ పరిధిలోని స్వర్ణముఖి నది కాజ్‌వేపై వెళుతున్న మీని లారీ మంగళవారం అదుపు తప్పి స్వర్ణముఖి నదిలో పడిపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. స్థానికుల వివరాలు.. నాయుడుపేట పట్టణం నుంచి మేనకూరు పరిశ్రమల కేంద్రం వద్దకు లోడింగ్ చేసుకునేందుకు మీని లారీ తీసుకుని వెళుతున్నారు. మార్గ మధ్యలో పట్టణ పరిధిలోని స్వర్ణముఖి కాజ్‌వే వద్ద ముందు వెళుతున్న వాహనాన్ని అధిగమించబోయి అదుపు తప్పి కాజ్‌వే దిమ్మెలను ఢీకొంది. ఆపై నది ఒడ్డున మీనిలారీ పడిపోయింది. లారీ డ్రైవర్ వెంకటేశ్వర్లు చేతికి గాయాలయ్యాయి.

పెళ్లకూరులో విషాదం



మస్తాన్(ఫైల్)

పెళ్లకూరు: రోడ్డు ప్రమాదంలో పెళ్లకూరుకు చెందిన పులి మస్తాన్(38) మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు... తొట్టంబేడు మండలం, కనపర్తి గ్రామానికి చెందిన మస్తాన్, మానస దంపతులు జీవనోపాధి కోసం పెళ్లకూరులో చిరు వ్యాపారం చేసుకుంటూ స్థిరపడ్డారు. మస్తాన్ పనుల నిమిత్తం మోటారు బైక్‌లో వెంకటగిరికి వెళుతుంగా మార్గ మధ్యంలో పెరిమిడి క్రాస్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో మస్తాన్ అక్కడికక్కడే మృతి చెందాడు.

మధుసూదనుడు.. అపర భగీరథుడు

- తొట్టంబేడులో చెరువులకు గంగనీరు
- లిఫ్టిరిగేషన్ ద్వారా మళ్లింపు
- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంత నిధులతో తరలింపు
- బీడు భూములు సస్యశ్యామలం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం



లిఫ్టిరిగేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి(ఇన్‌సెట్) స్విచ్ ఆన్ చేస్తూ..(ఫైల్)

శ్రీకాళహస్తి: ఆయన మాటే శాసనం. ఇచ్చిన మాట తప్పని నైజం.. ఎంతటి కష్టానికైనా వెనుకాడని ధైర్యం.. అన్నా.. అంటే కరిగిపోయే సేవా గుణం.. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సొంతం. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తొట్టంబేడు మండల రైతుల కల నెర్చి అపరభగీరథుడిగా పేరు తెచ్చుకున్నారు. సొంత నిధులు వెచ్చించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు గంగనీరందించి రైతుల బెంగ తీర్చారు. దీంతో మండలంలోని పెద్దకన్నలి, చేమూరు, చియ్యవరం, రాంబట్లపల్లి, మామిడిగుంట, కురవకనేరి తదితర గ్రామాల ఆయకట్టు సస్యశ్యామలం చేశారు. ప్రస్తుతం ఆ ప్రాంత రైతులకు నిర్భయంగా రెండు పంటలు పండించుకోగలుగుతున్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని అపర భగీరథునిగా పలువురు కొనియాడుతున్నారు.

ఎమ్మెల్యే చొరవతోనే..



తెలుగుగంగ పరీవాహక ప్రాంతంలో ఉన్న పెద్దకన్నలి చెరువుకింద పొలంలో ఏటా వరిపంట సాగుచేసుకుంటాం. ఒక్క పంటకు కూడా చివరి దశలో నీరందకపోవడంతో ఎండబెట్టుకునే పరిస్థితి ఉండేది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చొరవతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తెలుగుగంగ కాలువలో నీరు అందుబాటులో ఉన్న సమయంలో చెరువును నింపుకోవడం ద్వారా రైతులందరూ రెండు పంటలను పండించుకోగలుగుతున్నాము. – ధర్మారెడ్డి, రైతు, కల్లిపూడి

మాటంటే మాటే!



గతంలో ప్రజాప్రతినిధులందరూ ఎన్నికల సమయంలో మాటలు చెప్పి ఎన్నికల్లో గెలుపొందగానే తిరిగి ఎన్నికలు వస్తేగానీ మళ్లీ కనిపించేవారు కాదు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగానే ముందుగా రైతులకు ఇచ్చిన మాట కోసం చెరువులకు నీరందించే వరకు అపరభగీరథునిలా కృషి చేశారు.

– రాజేంద్ర, రైతు, చియ్యవరం, తొట్టంబేడు మండలం

అప్పట్లో చెరువు నిండేది కాదు



తెలుగుగంగ కాలువ నిండా నీరు ప్రవహించే సమయంలో కూడా మా గ్రామాల్లో చెరువులకు నీరు వచ్చే అవకాశం ఉండేది కాదు. దీంతో చెరువుల్లో నీరులేక పంటలను ఎండబెట్టుకునే పరిస్థితి ఉండేది. ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి విజయం సాధించిన ఏడాదిలోపే రైతుల కష్టాలు తెలుసుకుని చెరువులకు నీరందించారు.

– కాశి వెంకటేష్, రైతు, చియ్యవరం

ఎమ్మెల్యే మా దేవుడయ్యారు



రైతుకు జీవనాధారమైన పంటలను ఎండబెట్టుకునే పరిస్థితి లేకుండా చెరువులకు నీరందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి రైతుల పాలిట దేవుడయ్యారు. ఈ మాత్రం పంటలు పండించుకోగలుగుతున్నామంటే ఎమ్మెల్యే తీసుకున్న చొరవ వల్లే సాధ్యమైంది.

– మునిక్రిష్ణా రెడ్డి, రైతు, కల్లిపూడి

భర్త ఆత్మహత్య

సూళ్లూరుపేట: భార్య అలిగిందని భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సూళ్లూరుపేట పట్టణంలోని నాగరాజుపురంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం.. సత్యవేడు మండలం, ఆంబాకం గ్రామానికి చెందిన సతీష్‌కు రెడ్‌హిల్స్‌కి చెందిన అశ్వినితో ప్రేమవివాహం జరిగింది. సతీష్ శ్రీసిటీలో బస్సు డ్రైవర్‌గా పనిచేస్తూ నాగరాజపురంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆయన భార్య అశ్విని కూడా శ్రీసిటీలో ఓ కంపెనీలో పనిచేస్తోంది. సోమవారం ఇద్దరూ డ్యూటీకి వెళ్లి ఇంటికొచ్చారు. ఇంటికొచ్చిన కొద్ది సేపటికి ఇద్దరి మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ వివాదంతో అశ్విని బయట కూర్చుని ఉండగా సతీష్ తన లుంగీని కిటికీకి తగిలించుకుని ఉరివేసుకుని తనువు చాలించాడు. విషయం తెలుసుకున్న సతీష్ తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉందంటూ మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రహంరెడ్డి తెలిపారు.

ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతి చెందిన మస్తాన్

బాలాయపల్లి(సైదాపురం) : వెంకటగిరి–నాయుడుపేట రోడ్డులోని పెరిమిడి గ్రామ సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం.. తొట్టంబేడు మండలం, చిన కనపర్తికి చెందిన పులిమస్తాన్(38) బైక్‌లో వెంకటగిరి బయలుదేరాడు. పెరిమిడి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

చంద్రగిరి: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన ఆలస్యంలో వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. మండల పరిధిలోని కేఎంఎం కళాశాల వెనుక భాగంలో మహిళ మృతినట్టు గుర్తించి కొందరు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సీఐ రామయ్య తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతురాలు సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళగా గుర్తించారు.

హత్య కేసులో జీవిత ఖైదు

చిల్లకూరు: మండలంలోని కడివేడు పంచాయ, గుత్తావారిపాళెం సమీపంలో వాచ్‌మన్‌ని హత్య చేసిన ఘటనలో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ మంగళవారం గూడూరు ఏడో అదనపు జిల్లా అడిషనల్ జుడీషియల్ న్యాయమూర్తి తీర్పును వెల్లడించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుహాసిని వివరాల మేరకు.. ఓజిలి మండలానికి చెందిన కుదుముల రామసుబ్బయ్య గుత్తావారిపాళెంలోని ఓ ఆగ్రో ఫాంలో వాచ్‌మెన్. ఈ క్రమంలో అక్కడికి పనికి చేరిన గూడూరు రూరల్ మండలం, వేములపాళెంకు చెందిన తుపాను వెంకటేశ్వర్లు 2021 జూలై 7వ తేదీన వాచ్‌మన్ రామసుబ్బయ్యపై కర్రతో దాడి చేయడంతో అతను మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. నిందితుడిపై నేరం రుజువైంది. దీంతో న్యాయమూర్తి అతనికి జీవిత ఖైదు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధించినట్టు పీపీ తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా వలసలు



కొటబైలు : టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



సైదాపురం : పార్టీలో చేరిన దేవరవేమూరుకు చెందిన టీడీపీ కార్యకర్తలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- సాయిబూలపల్లిలో 23 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక
- గుల్లావాండ్లపల్లె మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కూడా
- సాదరంగా స్వాగతించిన ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు వెల్లువెత్తాయి. మంగళవారం తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో కొటబైలు గ్రామ పంచాయతీ పరిధిలోని గుల్లావాండ్లపల్లెకు చెందిన మాజీ సర్పంచ్ పవీ.రమణ, మాజీ ఎంపీటీసీ బాబాసాహెబ్ వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. అలాగే అదే పంచాయతీకి చెందిన సాయిబూలపల్లెకు చెందిన 23 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. చెన్నారెడ్డిగారిపల్లెకు చెందిన మరో 6 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేసిన పార్టీని ఆదరిస్తారనేందుకు ప్రతి పక్ష పార్టీ టీడీపీ నేతలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్న పరిణామాలే నిదర్శనమన్నారు. పార్టీలో చేరిన వారిలో గుల్లా వాండ్లపల్లె నుంచి రాజన్న, సాహెబ్‌పీర్, యాసిన్, నజురుల్లా, సాయిబూలపల్లె నుంచి మాబుసాహెబ్, హుస్సేన్, కాసింసాహెబ్, బావాజీ, వల్లి, సుబాన్‌సాబ్, హబీబ్, యాసిన్, అల్లాభక్షు, ఖాసీం, అహ్మదుల్లా, ఖాసింసాబ్, నసీబ్, అక్బర్‌ఖాన్, అహ్మద్, షరీఫ్, అబ్బాస్‌వల్లి, ముస్తఫా, షఫీ, చెన్నారెడ్డిగారిపల్లె నుంచి రెడ్డెప్ప, నాగభూషణ, మోహన్, రమణ, రెడ్డెమ్మ, తదితరులు ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కొండారెడ్డి, సర్పంచ్ రెడ్డెమ్మ, మాజీ సర్పంచ్ చిన్నబాబు, మహేంద్రరెడ్డి, రామ్మూర్తి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

సైదాపురం: మండలంలోని రాగనరామాపురం గ్రామంలో మంగళవారం దేవరవేమూరు, అనంతమడుగు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. దేవరవేమూరు గ్రామానికి చెందిన 18 కుటుంబాల నేతలు రాధకృష్ణారెడ్డి, మస్తాన్‌రెడ్డిల సారథ్యంలో.. అలాగే అనంతమడుగు పంచాయతీ నుంచి లేబాక పెంచలయ్య, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో దేవరవేమూరు గ్రామానికి చెందిన వారు సూరపాక పెంచలమ్మ, పెంచల దాసరయ్య, సుబ్బమ్మ, సుజాత, చినపెంచలయ్య, విజయమ్మ, బీ.మొగిలయ్య, పసపల మస్తానమ్మ, పెద్దమస్తానమ్మ, మందాలక్ష్మమ్మ, పందిటి తిరుపతయ్య, మంగళపూరి లక్ష్మణ్, తలమాల డాన్, బుజ్జా సుబ్రమణ్యం, షేక్ మహమ్మద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ రవికుమార్, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ భాస్కర్, ఎంపీటీసీ వెంకటరమణయ్య, సర్పంచ్ వరప్రసాద్‌రాజు, రామ్‌గోపాల్‌రెడ్డి, మోహన్‌రావు, అబ్బిరాజు, మాల కొండారెడ్డి, ఉసామధు, ఏడుకొండలు, హరి యాదవ్, వెంకటేశ్వర్లుయాదవ్, శ్రీధర్, వెంకటేశ్వర్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి..



సత్యవేడు : ఉషాకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుతున్న నూకతోటి రాజేష్

సత్యవేడు: వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు పెరుగుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా సత్యవేడు మండల ఎస్సీసెల్ మాజీ కన్వీనర్ ఉషా తన అనుచరులు 20మందితో కలిసి వైఎస్సార్‌సీపీలో చేశారు. మంగళవారం సత్యవేడు దళితవాడలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేశారు. పార్టీలో చేరిన వారిలో ఉషా డేవిడ్, చిన్న, మురళి, అయ్యప్ప, జ్ఞానం, తరుణ్, అన్బు, కుమార్, శివ, తుల్ కాఫేయస్, మణికంఠ, జ్ఞానయ్య, జయరాయాజ్ మురళి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో తాడిపత్రి పరిశీలకుడు బీరేంద్రవర్మ, సర్పంచ్ రమేష్, జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్, మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గురుప్రసాద్, సచివాలయ కన్వీనర్ కే.సోమశేఖర్, పళని, జోషప్, ఎంపీ రవి, కేఎం.సురేష్ పాల్గొన్నారు.

వలసల జోరు



శ్రీకాళహస్తి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



బృందమ్మ కాలనీ: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, సుబ్రమణ్యం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు ఆగడంలేదు. ఇందులో భాగంగా 24వ వార్డుకు చెందిన బీజేపీ నాయకులు రామిశెట్టి మురళి, అద్దంకి రాజేష్, వారి మిత్రబృందం సాయి, షకీల్, ప్రవీణ్, ఖలీల్, శ్రీను, వవిరి, ఇర్ఫాన్, అజ్గర్, సాగర్ తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. అదేవిధంగా శ్రీకాళహస్తి మండలం, వెలంపాడుకు చెందిన 21 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



24వ వార్డు బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే

ప్రాణం తీసిన ఈత సరదా



స్వర్ణముఖి నదీ తీరం వద్ద యువకుడి మృతదేహం

నాయుడుపేట టౌన్ : ఈత సరదా ఓ యువకుడి ప్రాణాలు తీసిన ఘటన మండల పరిధిలోని మర్లపల్లి జాతీయ రహదారి కూడలి సమీపంలో స్వర్ణముఖి నది వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం.. తమిళనాడు రాష్ట్రం, వేలూరు జిల్లా, కడియనల్లూరు గ్రామానికి చెందిన కుమార్‌రాజేష్(31) ఓజిలి మండలం, పెదపరియ గ్రామ సమీపంలో ఉన్న ఓ ప్రయివేటు పరిశ్రమలో రెండేళ్లుగా పనిచేస్తున్నాడు. పరిశ్రమ వద్దే నివాసం ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం రాజేష్ అదే పరిశ్రమలో పనిచేస్తున్న తన స్నేహితులు శ్రీనివాస్, శశికుమార్‌తో కలిసి మండల పరిధిలోని మర్లపల్లి జాతీయ రహదారి కూడలి సమీపంలో స్వర్ణముఖి బ్రిడ్జి కింద నదిలో సరదగా ఈత కొట్టేందుకు వెళ్లారు. సాయంత్రం వరకు నది వద్దే ఉన్నారు. శ్రీనివాసన్, శశికుమార్ ఇద్దరూ అక్కడి నుంచే వచ్చేశారు. రజేష్ మాత్రం ఈత కొడుతూ నీటిలో మునిగిపోయి మృతిచెందాడు. సోమవారం రాత్రి నైట్‌డ్యూటీకి సైతం రాకపోవడంతో స్నేహితులు మంగళవారం ఉదయం స్వర్ణముఖి నది వద్దకు వెళ్లి చూడగా రాజేష్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న ఎస్‌ఐ గోపి స్వర్ణముఖి నది వద్దకు వెళ్లి రమేష్ మృతదేహాన్ని వెలికితీశారు. ఆపై మృతుడి తల్లి పుష్పమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సుపరిపాలనకే మా మద్దతు



వైఎస్సార్‌సీపీలో చేరిన తిరుమల నగర్ పంచాయతీ వాసులతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ప్రజా సంక్షేమానికి, సుపరిపాలన అందజేస్తున్న సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే తమ మద్దతు ఉంటుందని తిరుమల నగర్ పంచాయతీ పరిధి, కోళ్ల ఫారంకు చెందిన ప్రజలు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సమక్షంలో 23 మంది టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోళ్లఫారం నుంచి ఈశ్వరయ్య, దామోదర్‌నాయుడు, రామోజీనాయక్, రమేష్, మారయ్య, సిద్దార్థ్, నవీన్, టీడీపీ నుంచి జయచంద్రారెడ్డి, మురళి, నాగరాజ, శివ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పంచాయతీ పార్టీ అధ్యక్షులు మొదలియార్ రమేష్, ఎంపీటీసీ శ్రావణ్, వంశీవర్మ, మోహన్‌రెడ్డి, యశ్వంత్, జానకిరామిరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.